# 13

# దేవుని ప్రజల కొరకు ప్రత్యేకమైన పదజాలం

బైబిలు వర్ణనను ఆధారం చేసికొని పరలోకాన్ని చిత్రించుకొనడానికి నీవు ఎప్పుడైనా ప్రయత్నించావా? దాదాపు మనం ఎదురు చూచేదానికంటే అది చాల వ్యత్యాసంగా ఉండవచ్చు. మనం ఊహించే దానికంటే మన పరలోక నివాసము తప్పక బహు గొప్పగా ఉంటుంది సరిగదా. బంగారు, గాజు మరియు ముత్యములవంటి భూసంబంధ మైన పదార్థములతో వర్ణించే దానికంటెను ఎంతో మహిమాయుక్తంగా అది ఉంటుంది.

"రాజ్యము" మరియు "సంఘము" అనేవాటిని దేవుని వర్తమానికులు వర్ణించేవాటిని చిత్రించుకొనడానికి ప్రయత్నించేవారి విషయంలో కూడా అదే నిజమయి ఉంటుంది. ఈ పదాలు లేఖనాల్లో ఎంత తరచుగా ఉపయోగించబడ్డాయంటే, ఈ పదాలను మనం సరిగా అర్థం చేసికోకుండ దేవుని రక్షణ సంకల్పాన్ని దాదాపుగా అర్థం చేసికోలేమేమో అన్నట్టు ఉంటుంది.

## "రాజ్యము" అనే పదం

బైబిలు యొక్క రెండు నిబంధనలలో దేవుని రాజ్యము అనేది రాజ్యంగా ప్రవచింపబడింది, బయలుపరచబడింది కూడా. అది పాత నిబంధనలోను, క్రొత్త నిబంధన యొక్క ప్రారంభ భాగంలోను ప్రవచింపబడింది, మరియు అది వాస్తవికమై యున్నట్టు అపొ. 2లోను మిగిలిన క్రొత్త నిబంధన అంతటిలోను తెలుపబడింది. కొన్ని సార్లు ప్రవచనంలో రాజ్యము గురుతులతోను, చిత్రరూపంలోను చిత్రించబడింది. దాని వాస్తవికత ప్రవక్తలు ప్రసాదించిన చిత్రంకంటే బహు గొప్పదిగాను, ఎక్కువ

మహిమాయుక్తమయ్యిందిగాను ఉంది. ప్రవక్తల రూపచిత్రం ఖచ్చితమైనది లేక హెచ్చుతగ్గులులేనిది, కాని ఉపయోగింపబడిన అలంకార భాషనుబట్టి అది ముసుగు వేయబడినట్టు మర్మంగా ఉంది.

"రాజ్యము" అనే పదం పాత, క్రొత్త నిబంధనలలో ప్రాముఖ్యమైనదే, కాని దాని క్రొత్త నిబంధన ప్రయోగమందు యిక్కడ మనం ప్రత్యేకమైన అభిలాష కలిగియున్నాం. క్రొత్త నిబంధనలో దేవుని రాజ్యము పాత నిబంధన ప్రవచనాల నెరవేర్పుగా చూపించ బడింది. బైబిల్లో ప్రయోగించిన ఈ పదాన్ని సమగ్రంగా గ్రహించ లేకపోవడంవలన, క్రీస్తు సంఘాన్ని ఒకడు సరిగా అర్థం చేసికోలేకపోతున్నాడు (అనుబంధం 4, 272వ పేజీలో చూడు).

ఈ పదాన్ని మనం మూడు కోణాల్లోనుండి పరీక్షించుదాం, దాని ప్రయోగాల్లో ప్రతి ఒక్కటి క్రీస్తు స్థాపించిన సంఘానికి సంబంధించియున్నట్టు తెలుపుతోంది.

## దాని రాజకీయ ఉపయోగం

"రాజ్యము" అనే పదం బైబిల్లో తొలిగా రాజకీయమైన భావంలో, ఒక పరిధికి సంబంధించిన ఉన్నత అధికారిని, ఏలికను ఆ పరిధికి సంబంధించిన శక్తిగల రాజును సూచించడానికి ఉపయోగింపబడింది.

ఇశ్రాయేలు జనాంగంతో దేవుడైన యెహోవాకు గల బాంధవ్యం – ఈ పదం రాజకీయంగా ఉపయోగించుటలో ఉదహరించబడింది. ఇశ్రాయేలు చరిత్ర ఆరంభమందు, దేవుడు వారికి రాజుగా ఉండేవాడు. వారి ప్రభుత్వానికి ఆయన ఏలుబడి చేసే రాజుగాను, వారి మతానికి ఆయన శిరస్సుగాను ఉండేవాడు. ఆ కాలంలో ఇశ్రాయేలుయొక్క ప్రభుత్వం దైవికమైన రాజ్యంగాను, ఆ దేశము దేవునిచే ఏలుబడి చేసేదిగాను ఉండేది. ఐగుప్తీయులను దేవుడు ఎర్ర సముద్రములో ముంచివేసినప్పుడు, మోషేయు ఇశ్రాయేలు కుమారులును, "యెహోవా నిరంతరము ఏలువాడు" అని వారు పాటపాడారు (నిర్గమ. 15:18). సీనాయి కొండఎదుట ఇశ్రాయేలీయులు దిగినప్పుడు దేవుడైన యెహోవాచే ఆ జనాంగం యిలా తెలియజేయబడింది, "కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధననుసరించి నడచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్తభూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురు" (నిర్గమ. 19:5, 6ఎ). వారు జీవించవలసిన కట్టడలు దేవుడైన యెహోవాచే అనుగ్రహించబడ్డాయి, న్యాయమంతా, మత సంబంధమైన కార్యక్రమములన్నీ ఆయన పేరట జరిగించబడుతూ

ఉండేయి. ఆయన ఇశ్రాయేలును యుద్ధాల్లో నడిపించాడు మరియు వారి విజయాలకు ఆయన ఘనత పొందాడు (సంఖ్యా. 21:34). ఆయన ఇశ్రాయేలు రాజు, దేశంగా ఇశ్రాయేలు ఆయన ప్రభుత్వంలోను, ఆయన అధికారంలోను ఉండేది.

సమూయేలు కాలంలో, తన చుట్టునున్న సకల జనులవలె ఉండాలనే భావంచేత నడిపింపబడినదై, భూసంబంధమైన రాజును అనుగ్రహించుమని ఇశ్రాయేలు దేవుని అడిగింది. దేవుడు ప్రజలయొక్క మనవిని అంగీకరించి, సౌలును ఆయన తొలి రాజుగా దయచేశాడు. ఇశ్రాయేలు రాజు ఏక చక్రాధిపతియై యుండడానికి వీలులేదు. అతడు దేవుడైన యెహోవాకు సహాయపడెడువాడుగాను సేవకుడుగాను ఆయనకు బాధ్యుడై యుండాలి. అతని అధికారము మోషే ధర్మశాస్త్రంచేత పరిమితి చేయబడుతుంది. అతడు దేవుడైన యెహోవాకు సేవకుడైయుండి, భూమిమీద ఆయన ప్రతినిధిగా ఉండాలి. శత్రువులకు విరోధంగా అతడు ఇశ్రాయేలీయులను కాపాడాలి, ఇశ్రాయేలీయులను నీతిలో నడిపించాలి, జనాంగాన్ని లేక దేహాన్ని ఏకంగా బంధించి యుంచాలి.

రాజకీయమైన భావంలో రాజ్యము, ఏలికయైయున్న ఒక రాజు, ఒక విధమైన ఆధిపత్యము, ఏలుబడి క్రిందనున్న పౌరులు, తన ఏలుబడి కొనసాగేలా రాజుచే చేయబడిన చట్టాలు కలిగియుంటుంది. రాజ్యాలు పెద్దవిగాని చిన్నవిగాని కావచ్చు; వాటి ఏలుబడికి భౌతికమైన భూభాగం అవసరమైయుండవచ్చు లేదా తిరుగుడు జాతులుగా ఉండవచ్చు. "రాజ్యము" అనే పదంలో ఉండే ప్రాముఖ్యమైన విషయం– రాజుయొక్క ఏలుబడి మరియు పౌరులుగా జనులు రాజునకు విధేయులై యుండడమే.

## దాని ప్రవచనపు ప్రయోగం

"రాజ్యము" అనే పదానికి లేఖనాలలో ప్రవచనపు ప్రయోగం కూడా ఉంది. క్రైస్తవ యుగము అనబడే లోకముయొక్క చివరి యుగములో లోకమందు దేవుడు చేయనుద్దేశించిన పనిని ముందుగా తెలియజేయడానికి గాను పరిశుద్ధాత్మచే ఈ ప్రవచనపు పదము ఉపయోగింపబడింది.

"రాజ్యము"ను గూర్చిన ప్రధానమైన పాత నిబంధన ప్రవచనము దానియేలు 2లో కన్పిస్తుంది. ఇలా వ్రాయడానికి దానియేలు పరిశుద్ధాత్మచే ప్రేరేపింపబడ్డాడు, "ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును, దాని కెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగములవరకు నిలుచును" (దానియేలు 2:44). ప్రవచింపబడిన

రాజ్యమును గూర్చి దానియేలుయొక్క ప్రత్యక్షత ప్రాముఖ్యమైన సత్యాలను బోధిస్తుంది. మొదటిది, అది యొక ప్రత్యేకమైన రాజ్యము, లేక రాజరికపు ఏలుబడి, పరలోకమందున్న దేవునిచే స్థాపింపబడుతుంది. రెండవది, అది అంతములేని లేక నిత్యరాజ్యమై యుంటుంది. మూడవది, శక్తిలోను, కొనసాగింపబడుటలోను లోక రాజ్యములన్నిటికంటె మిన్నయైనది.

పైగా, బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క ప్రకటనలో దేవుని రాజ్యము యొక్క రాకను గూర్చిన ప్రవచనము ప్రధాన స్థానమునాక్రమించింది (మత్తయి 3:1, 2). అలాగే క్రీస్తుప్రభువు యొక్క ఉపదేశంలో కూడా (మత్తయి 4:17). ప్రభువైన యేసుచే ప్రకటింపబడిన సువార్త దేవుని రాజ్య సువార్తయైయుంది (మత్తయి 9:35). పన్నెండుమంది అపొస్తలులును, డెబ్బది మందియు (లూకా 10:1-20) దేవుని రాజ్యము సమీపమైయున్నట్టు ప్రకటించడానికి ప్రభువుచేత పంపబడ్డారు (మత్తయి 10:7; లూకా 10:9). ప్రభువైన యేసుయొక్క ఉపమానాలలో మూడవ భాగము దేవుని రాజ్య సత్యమును వివరించినవే. రాజ్యము వచ్చేలా ప్రార్థించుదని ఆయన తన శిష్యులకు బోధించాడు (మత్తయి 6:10).

యోహాను, ప్రభువైన క్రీస్తును, రాజ్యమును గూర్చి ఎంత తరచుగా ఉపదేశించారో అనే దాన్ని ఆధారంగా తీసికొని, అనేక వాస్తవాలను నేర్చుకోవచ్చు: మొదటిది, దేవుని సంకల్పంలో రాజ్యముయొక్క రాక బహు ప్రాముఖ్యమైనదిగా ఉంది. రెండవది, రాజ్యము యొక్క రాక సమీపమైయుంది, వచ్చేస్తుంది, లేక దగ్గరగా ఉంది. మూడవది, వస్తూ ఉండిన రాజ్యము దానియేలు ప్రవచనము యొక్క స్పష్టమైన నెరవేర్పైయున్నది. నాల్గవది, రాజ్యము రావడమనేది దేవుని పనియేగాని, నరునిది కాదు. అయిదవది, అది వచ్చినప్పుడు, దానిలో ప్రవేశమునకైన దేవుని షరత్తులను అనుసరించినప్పుడే జనులు దేవుని రాజ్యములో ప్రవేశింపగలరు (యోహాను 3:5).

అపొ. 2నుండి, రాజ్యము వాస్తవమైనదిగాను, అది ఉన్నట్టుగాను చెప్పబడుతునే ఉంది. ప్రభువు నీకొదేముకు యిలా తెలిపారు, - "ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3:5). అయితే సమరయలో ఫిలిప్పు క్రీస్తును ప్రకటించిన విషయాన్ని గూర్చి లూకా వ్రాస్తూ యిలా తెలిపాడు, "అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమునుగూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించు చుండగా వారతని నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (అపొ. 8:12). రాజ్యము అప్పటికి లేకుండినట్లయితే, ఫిలిప్పు అలా ప్రకటించియుండేవాడు కాదు.

అప్పుడు "ప్రవచనపు ప్రయోగంలో రాజ్యము" అనే పదం ఈ లోకానికి దేవుని చిత్తమేమైయుందో దానికి లోబరచుకొన్న వారిపై దేవుని ఆత్మసంబంధమైన ఏలుబడిని సూచిస్తుంది. అది ఏలుబడి పరిధిని కూడా సూచిస్తుంది – ఈ ఏలుబడి ఒక జీవితంపై దేవుని ఏలుబడిని, పరిధి అంటే దేవుని ఏలుబడి విదితమైయున్న ఆత్మసంబంధమైన పరిధియైయుంది. "సంఘము" అనే పదంలో క్రీస్తుయొక్క రాజరికపు ఏలుబడి గుప్తమైయుంది లేక చేర్చబడింది: సువార్తను అంగీకరించుటచే ఒకడు క్రీస్తుయొక్క చిత్తానికి లోబడినవాడై యుండగా, సంఘమను క్రీస్తు శరీరంలోనికి అతడు తేబడతాడు; సంఘమునకు శిరస్సైయున్న క్రీస్తుకు లోబడుతూ అతడు జీవిస్తాడు. అతడు భూమిమీదనున్న దేవుని రాజ్యంలో రాజ్యంగా జీవిస్తాడు. ప్రజల హృదయాలమీద క్రీస్తుయొక్క రాజరికపు ఏలుబడి సంఘాన్ని సృష్టిస్తుంది. ఈ విధంగా, "దేవుని రాజ్యము" మరియు "క్రీస్తు సంఘము" అని వ్యక్తపరచబడేవి, మత్తయి 16:18, 19లో ప్రభువైన యేసు బయలుపరచినట్టు, ఒకే భావము కలిగియుండగలవు.

## దాని ప్రస్తుత ప్రయోగం

"రాజ్యము" అనే పదముయొక్క రాజకీయపు పూర్వ చరిత్ర, ప్రవచనపు ప్రయోగము, మరియు క్రొత్త నిబంధన వాస్తవం అనేవి ఆ పదముయొక్క ప్రస్తుతపు ఆచరణలోని ప్రయోగాన్ని కోరుతున్నాయి.

మొదటిగా, **ప్రవచనపు నెరవేర్పు యొక్క భావంతో అది ఉపయోగింపబడాలి.** ఏ రాజ్యాన్ని గూర్చి దానియేలు పలికాడో అది వచ్చింది. రాచరికపు ఏలుబడిగా లోకంలో దేవుని యొక్క ప్రత్యేకమైన పని, ఆత్మసంబంధమైన పరిధికి సంబంధించిన ఏలుబడి నేడు ఉంది. దేవుని చిత్తానికి లోబడినవారు రాజుగా దేవునియొక్క ఏలుబడి క్రిందికి వచ్చారు. దేవుని రాజ్యము వస్తుందని చెప్పిన ప్రవచనాలు నెరవేర్చబడ్డాయి.

రెండవదిగా, **నేటి దినపు వాస్తవికత యొక్క భావంలో "రాజ్యము" అనే పదాన్ని మనం ఉపయోగించాలి.** ఇక మీదట దేవుని రాజ్యము రానైయున్నది కాదు. విశ్వాసంతో కూడిన విధేయత ద్వారా ఎవరు ఆయన సంఘంలోనికి వస్తారో, వారిపై క్రీస్తు నేడు ఏలుచున్నాడు. ఒక విధంగా మన ప్రార్థన "నీ రాజ్యము వచ్చును గాక" అని కాదు గాని "నీవు నా జీవితముపై ఏలునట్లును నేను నీ రాజ్యములో ఉండునట్లును నీ చిత్తమునకు నేను సంపూర్ణంగా లోబడియుందును గాక" అని ఉండాలి.

మూడవదిగా, **పరలోక సంబంధమైన దేవుని ఏలుబడి** భూమిమీద ఒక భాగాన్ని సూచించునట్లుగా ఈ పదాన్ని మనం ఉపయోగించాలి. ప్రత్యేకించి ఏర్పరచబడిన

ప్రజలు, అంటే సంఘము తన రాజ్యముయొక్క భూసంబంధమైన భాగమైయుంది. ప్రభువైన యేసును, క్రొత్త నిబంధన లేఖకులును – వచ్చియున్న దేవుని రాజ్యము లేక క్రీస్తు రాజ్యము సంఘమే అయ్యున్నట్టు చూపించారు. రాజుకు చూపించే విధేయత, పౌరత్వాన్నీ, రాజ్యాన్నీ సృజించుతోంది. విధేయతతో కూడిన విశ్వాసులైన వారి సమాజాన్ని ప్రభువు తన సంఘమని పిలిచారు (మత్తయి 16:18, 19).

నాల్గవదిగా, **ఆత్మసంబంధమైన ఏలుబడి** సందర్భంలో మనం ఆ పదాన్ని చూడాలి. నమ్మకమైయున్న క్రైస్తవులు నేడు క్రీస్తుయొక్క ఆత్మసంబంధమైన ఏలుబడి క్రింద నిలిచియుండి, రాబోవు నిత్యత్వంలో దేవునితోను, క్రీస్తుతోను, పరిశుద్ధాత్మతోను పూర్ణమైన సన్నిహితమైన బాంధవ్యంలోనికి ప్రవేశింప కనిపెట్టుచున్నారు లేక ఎదురు చూస్తున్నారు. సంఘమే నేటి రాజ్యమైయుంది, కాని దాని సభ్యులు రానైయున్న నిత్యరాజ్యం కొరకు కనిపెడుతున్నారు. "రాజ్యము" అనే దానికి భవిష్యత్ అర్థముంది. "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని ..." (మత్తయి 7:21) అని క్రీస్తుప్రభువు అన్నారు. పౌలు యిలా వ్రాశాడు, "ప్రభువు ప్రతి దుష్కార్యమునుండి నన్ను తప్పించి తన పరలోక రాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును. యుగయుగములు ఆయనకు మహిమ కలుగును గాక, ఆమేన్" (2 తిమోతి 4:18). (భూమిమీద) పౌలు దేవుని రాజ్యములో ఉన్నాడు, కాని పరలోకమందున్న రాజ్యములో ప్రవేశించాలని ఎదురు చూస్తున్నాడు. అతడు దేవుని రాజ్యాన్ని పాత క్రొత్త నిబంధనలలోని ప్రవచనాల పరిపూర్ణతగా చూచాడు. వాటిని క్రీస్తు నిర్మించిన సంఘంలో ప్రస్తుత కాలపు వాస్తవాలుగాను నిత్యత్వానికై నిలిచిన వాగ్దానంగానూ కనుగొన్నాడు.

క్రొత్త నిబంధనలో గుండ ఒకడు సాగిపోతూ ఉండగా, అది "పరలోక రాజ్యమ"ని గాని, "దేవుని రాజ్యమ"ని గాని లేదా రాజ్యమును సూచించే మరొక ప్రయోగాన్ని – "రాజ్యము" అనే పద ప్రయోగం తగ్గిపోతున్నట్టు అతడు గమనిస్తాడు. "రాజ్యము" అనే రిఫరెన్సులు మత్తయిలో 49 సార్లు, మార్కులో 15 సార్లు, లూకాలో 39 సార్లు, యోహానులో 5 సార్లు, అపొస్తలుల కార్యాలలో 8 సార్లు, పౌలు పత్రికలలో 14 సార్లు, సాధారణమైన పత్రికలలో 2 సార్లు, హెబ్రీయులకులో 2 సార్లు, ప్రకటనలో 3 సార్లు కనిపిస్తాయి. అందును బట్టి, "రాజ్యము" అనే పదము కొనసాగియు, తగ్గిపోయిన ప్రయోగంగా క్రొత్త నిబంధనలో ఉంది (అనుబంధము 4, 272వ పేజీలో చూడు).

క్రొత్త నిబంధన లేఖకులలో మత్తయి మాత్రమే "పరలోకరాజ్యము" అని ఉపయోగించాడు. మార్కు, లూకా, యోహానులు మాత్రం "దేవుని రాజ్యము" అని

ఉపయోగించారు. అపొస్తలుల కార్యాలకు వచ్చేసరికి "రాజ్యము" అనే పద ప్రయోగం తగ్గు ముఖం పెట్టినట్టుండగా, "సంఘము" అనే పద ప్రయోగము హెచ్చు ముఖం పెట్టింది. "రాజ్యము" అనే పదము యొక్క స్థానంలో "సంఘము" అనే పదం పరిశుద్ధాత్మచే అమర్చబడినట్టు అన్పిస్తుంది.

## "సంఘము" అనే పదం

క్రొత్త నిబంధన సందేశమంతటితో దానికున్న కీలక సంబంధాన్ని బట్టి "సంఘము" అనే పదానికి చాలా ప్రత్యేకమైన ప్రాధాన్యత జత చేయబడింది. గ్రీకు క్రొత్త నిబంధనలో 114 సార్లు ఉపయోగింపబడిన పదం ఆగ్లంలో "చర్చ్" అని తర్జుమా చేయబడింది. క్రొత్త నిబంధనలో ఈ పద ప్రయోగాన్ని గ్రహించకుండ, లోకం కొరకైన క్రీస్తుయొక్క రక్షణ విధానాన్ని అర్థం చేసికోవాలని నిరీక్షించడం కుదరని పని అనడం సబబుగా ఉంటుందేమో.

### దాని సాధారణమైన ప్రయోగం

అన్నిటికి ముందుగా, ప్రత్యేకింపబడిన మత సంబంధమైన ఏ భావం లేకుండ ఈ పదము సాధారణమైనదిగాను దినచర్యలో వాడబడేదిగాను ఉంది.

అపొ. 19లో ఎఫెసులో రేగిన అల్లరికి సంబంధించిన సందర్భంలో బయటికి వచ్చిన ఈ ప్రయోగాన్ని దీనికి ఉదాహరణగా ఉపయోగించవచ్చు. క్రైస్తవ్యాన్ని గూర్చి కల్లోలం రేగింది. సమీపంగా ఉన్న నటన శాల యొద్దకు జనులు తరలి వచ్చారు, అల్లరి తాండవించింది. ఆ కూడికను గూర్చి లూకా యిలా అన్నాడు, "ఆ **సభ** గలిబిలిగా ఉండెను గనుక కొందరీలాగున కొందరాలాగున కేకలువేసిరి; తామెందు నిమిత్తము కూడుకొనిరో చాలా మందికి తెలియలేదు" (అపొ. 19:32; ఒత్తి పలికింది నాది).

సభ అని ఈ వచనంలో లూకాచే వినియోగింపబడిన పదం *ekklesia* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. "సంఘము" అనే పదం కూడా *ekklesia* అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. కడకు, ఆ పట్టణపు కరణము యిలా అన్నాడు,

> అయితే మీరు ఇతర సంగతులను గూర్చి యేమైనను విచారణ చేయవలెనని యుంటే అది క్రమమైన **సభలో** పరిష్కారమగును. మనము ఈ గలిబిలిని గూర్చి చెప్పదగిన కారణమేమియు లేనందున, నేడు జరిగిన అల్లరిని గూర్చి మనలను విచారణలోనికి తెత్తురేమో అని భయమగుచున్నది. ఇట్లు గుంపు కూడినందున తగిన కారణము

చెప్పజాలమని వారితో అనెను (అపొ. 19:39, 40; ఒత్తి పలికింది నాది).

"అతడీలాగున చెప్పి **సభను** ముగించెను" అని లూకా దానితో కలిపాడు (అపొ. 19:41; ఒత్తి పలికింది నాది).

పట్టణానికి సంబంధించిన కూడికను వివరించిన దీనిలో ముమ్మారు *ekklesia* అనే గ్రీకు పదాన్ని లూకా వినియోగించాడు (అపొ. 19:32, 39, 41). కూడిక అనే ఉద్దేశంతో అతడీపదాన్ని వినియోగించాడు, ఎందుకంటే కూడిన ఆ సభను 32, 41 వచనాల్లో అతడు *ekklesia* అని పిలిచినది 30వ వచనంలో అల్లరి మూకగా చిత్రించబడింది. నాటక శాలలో కూడిన గుంపు *(ekklesia)* పిలువబడిన కూడిక కాదు; అల్లరి కారణంగాను గలిబిలిగా జరిగిన సంఘటనవలన ఏర్పడిందే. 39వ వచనంలో న్యాయ సమ్మతంగా సంగతులను ఆలోచించే క్రమమైన సభను కూడా లూకా *ekklesia* అని పిలిచాడు.

*Ekklesia* అనే దాన్ని లూకా ఉపయోగించిన వెలుగులో, మత సంబంధం కాని ప్రయోగంలో ఏ విధమైన కూడికనైనా సూచించడానికి ఆ పదం శ్రేష్ఠమైనదిగా ఆలోచింపవచ్చు. కొన్నిసార్లు మీటింగు ఏర్పాటుచేయబడుతుంది లేక పిలువబడుతుంది; లేదా కొన్నిసార్లు కూడిక సంభవిస్తుంది. ఈ కూడికల్లో ప్రతి దానిని *ekklesia* అని లూకా పిలిచాడు.

క్రొత్త నిబంధనలో మత సంబంధంకాని ప్రయోగంలో *ekklesia* పిలువబడిన – సభ అనే దానికంటే ఎక్కువగా "కేవలం ఒక సభ" అనే భావంతో ఉపయోగింప బడినట్టు భాషా నిపుణులలో కొందరు నేడు నమ్ముతారు. అపొ. 19లో లూకా ఆ పదాన్ని ఉపయోగించిన తీరు వారి తీర్మానాన్ని స్థిరపరచుతున్నట్టు కన్పిస్తుంది.

మత సంబంధమైన భావంతో మన ప్రభువు దాన్ని ఉపయోగించక ముందు మత సంబంధం కాని లోకంలో *ekklesia* అనే పదం ఎలా ఉపయోగించబడిందో లూకా మనకు లోతుగా చూపుతున్నాడు. ఈ పద ప్రయోగానికి ఉన్న పూర్వ చరిత్రను ఆధారం చేసికొని, మన ప్రభువు *ekklesia* అనే పదాన్ని ఉపయోగించిన విధానాన్ని బాగుగా గ్రహించవచ్చు.

## దాని మత సంబంధమైన ప్రయోగము

క్రొత్త నిబంధనలో *ekklesia* అనే పదానికి మత పరమైన ప్రయోగం కూడా ఉంది. యూదా మతము యొక్క పూర్వ చరిత్రయైన పాత నిబంధననుండి క్రొత్త నిబంధనకు

దేవుని ప్రజలు సమాజంగా కూడడమనే భావన ఉంది. పాత నిబంధనను గ్రీకులోనికి తర్జుమా చేసిన సెప్టూజంట్‌లో, ఇశ్రాయేలు యొక్క "సమాజం" హెబ్రీలో *qahal* అనే దాన్ని గ్రీకులోనికి, ప్రత్యేకించి ఇశ్రాయేలీయులు మత సంబంధమైన పనుల కొరకు దేవుడైన యెహోవా సన్నిధిలో కూడిన దానిని *ekklesia* అనే పదంతో తర్జుమా చేయబడింది (ద్వితీయో. 18:16; 31:30; 1 రాజులు 8:65; అపొ. 7:38).

ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు జనులు కూడివచ్చిన సమాజాన్ని సూచించడానికి ఒరిజినల్‌గా "సమాజ మందిరం" (సునగోగు) అనే పదం కూడా వాడబడింది. తరువాత, ఆరాధన కొరకై కూడిన క్రైస్తవుల కూడికకు ఆ పదం ఉపయోగించబడింది. యూదుల్లో నుండి క్రైస్తవులైన వారిని ఉద్దేశించి యాకోబు తన రచనను వ్రాసినందున, అతడు *sunagoge* మరియు *ekklesia* అనే రెండు పదాలను ఉపయోగించాడు. ఆరాధన కొరకై కూడిక క్రైస్తవుల స్థానిక సంఘాన్ని సూచించడానికి అతడు *sunagoge* అనే పదాన్ని వాడాడు (యాకోబు 2:2). ఒక స్థలంలో జీవించే విశ్వాసుల సమూహాన్ని సూచించడానికి అతడు *ekklesia* అనే పదాన్ని ప్రయోగించాడు (యాకోబు 5:14).

ఈ విధంగా, తనయందలి రక్షణ ద్వారా దేవునికి వింతైన జనముగా ఉండు వారికి పేరు పెట్టడానికి మన ప్రభువు (*ekklesia*) "సంఘము" అని తర్జుమా చేయబడిన పదాన్ని ఎన్నుకున్నాడు (మత్తయి 16:18), సాధారణమైన భావంలో "సభ" (assembly) కావచ్చు, కాని పాత నిబంధన ప్రయోగంలో అది "దేవుని ప్రజల సమాజాన్ని" సూచించడానికి వాడబడింది. మన ప్రభువు దినచర్యలోని ఒక పదాన్ని తీసికొని, దానికి ప్రత్యేకింపబడిన మత సంబంధమైన భావాన్ని యిచ్చాడు. ఆయన ఈ పదాన్ని ఎన్నుకొనడంలో, దైనందిక మరియు మత సంబంధమైన పూర్వ చరిత్రలనుండి తీసికొని, నూతనమైన తన సొంత భావాన్ని దానికి చేర్చాడు. ప్రభువైన యేసు ఆ పదానికి యిచ్చిన ప్రయోగంలో, తన రక్తంచే సార్వత్రికంగా విమోచింపబడిన దేవుని ప్రజలు సూచింపబడ్డారు (అపొ. 8:3; ఎఫెసీ. 1:22).

*Ekklesia* అనే పదంనుండి క్రొత్త నిబంధన తెచ్చిన మరొక ఉద్దేశం లేక ఆలోచన ఏమంటే, "బయటకు పిలువబడిన" లేక "ప్రత్యేకింపబడిన" అనే భావన. ఈ ఆలోచన సాధారణంగా వాడబడిన ఆ పదంలో లేకపోయినా, క్రీస్తు ప్రభువు చేసిన ప్రయోగంలో, ఈ భావము ప్రాముఖ్యమైన భాగమైయుంది. ఆ పేరు పెట్టబడిన ప్రజల స్వభావం చేత ఆ పదంలోనికి ఈ ఆలోచన చొప్పించబడింది.

పెంతెకొస్తు దినమున పేతురు ఆ జన సమూహంతో యిలా చెప్పాడు, "ఈ వాగ్దానము మీకును, మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు

తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందును" (అపొ. 2:39). "తన రాజ్యమునకును మహిమకును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెనని" పౌలు థెస్సలొనీకయులకు చెప్పాడు (1 థెస్స. 2:12). దేవుడు వారిని పిలిచింది సువార్త ద్వారానే. "మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మహిమను పొందవలెనని, ఆయన మా సువార్త ప్రకారము మిమ్మును పిలిచెను" అని పౌలు తెలిపాడు (2 థెస్స. 2:14). ఈ విధంగా, సువార్తవలన దేవునియొద్దకు పిలువబడిన జనులు "సంఘము" అని పిలువబడ్డారు (1 కొరింథీ. 1:1-3).

ఆ మీదట, పౌలు కొలస్సీ సంఘానికి యిలా తెలిపాడు, "ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది" (కొలస్సీ. 1:13, 14). పేతురు యిలా అన్నాడు, "అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశము ..." (1 పేతురు 2:9ఎ). "మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడని" పేతురు హెచ్చరించాడు (1 పేతురు 1:15).

స్థలమునుబట్టిగాని, ప్రత్యేకమైన సమయాన్ని లేక కాలాన్నిబట్టిగాని గౌరవం చూపకుండ క్రైస్తవ యుగములో ఉన్న దేవుని ప్రజలందరిని సూచించడానికి ప్రభువైన యేసు "సంఘము" (చర్చ్) అనే పదాన్ని ఉపయోగించారు. పెంతెకొస్తు దినాన స్థాపింపబడిన స్థానిక సంఘంలో నేడున్న ఏ క్రైస్తవుడును సభ్యుడై యుండకపోయినా, అన్ని కాలములలోను అన్ని స్థలాలలోనున్న నిజ క్రైస్తవులందరు ప్రభువు ఆనాడు స్థాపించిన ఆ సంఘంలోనే సభ్యులైయుంటారు. ప్రభువు యొక్క పునరుత్థానం తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన యెరూషలేములో అన్ని కాలాలకు ఒకేసారి సంఘం స్థాపింపబడింది. దానికి ఒకేఒక జన్మ దినముంది; ప్రతి శతాబ్దంలో మరల మరల అది జన్మ ఎత్తడం లేదు లేక మత భ్రష్టత్వపు కాలాల తదుపరి అది జన్మించలేదు.

## దాని అభ్యాస సంబంధమైన ప్రయోగము

ప్రభువు చేతను పరిశుద్ధాత్మ చేతను "సంఘము" అనే పదానికి యివ్వబడిన భావాన్ని క్రొత్త నిబంధనలో ఆచరణలోనికి తేబడాలని ఎదురు చూస్తూ ఉంటాం,

మరియు అది అలాగే ఉన్నట్టునూ మనం కనుగొంటాం.

అభ్యాస సంబంధమైన ప్రయోగంలో, "సంఘము" అనే పదాన్ని, దైవ ప్రేరేపితులైన లేఖకులు నాలుగు విధాలుగా ఉపయోగించారు. ఇవ్వబడిన స్థలంలో దేవుని ప్రజలయొక్క సమాజాన్ని సూచించడానికి వారు దాన్ని ఉపయోగించారు. "కొరింథులోనున్న దేవుని సంఘమునకు అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధపరచబడి, పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికి" అంటూ పౌలు వ్రాశాడు (1 కొరింథీ. 1:2). "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తునందు పరిశుద్ధులైన వారికి" అని ఫిలిప్పీ సంఘము సూచింపబడింది (ఫిలిప్పీ. 1:1). "తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసు క్రీస్తు నందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు" అని థెస్సలొనీకయలోని పరిశుద్ధులు సూచింపబడ్డారు (1 థెస్స. 1:1). ఇవ్వబడిన ఒక స్థలములో ఉన్న క్రైస్తవులందరు ఆ స్థలంయొక్క "సంఘముగా" పిలువబడ్డారు. స్థానిక సంఘ క్రైస్తవులు సార్వత్రిక సంఘాన్ని వ్యక్త పరచువారైయుంటారు. ఒకడు క్రీస్తు సంఘ సభ్యుడైనప్పుడు, తాను జీవించే స్థలమందున్న క్రైస్తవులలో భాగమై యుంటాడు.

రెండవది, ఒక ప్రాంతములో ఉన్న స్థానిక సమాజాలను గూర్చి మాట్లాడుటలో "సంఘము" అనే పదాన్ని దైవ ప్రేరేపితులైన లేఖకులు ఉపయోగించారు. లూకా యిలా వ్రాశాడు, "కావున యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధినొందుచు సమాధానము కలిగియుండెను; మరియు ప్రభువునందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను" (అపొ. 9:31). కొన్నిసార్లైతే, ఒక ప్రాంతంలో ఉన్న సంఘము బహు వచనంలో "సంఘములు" అని పిలువబడ్డాయి. గలతీయులకు పౌలు పత్రిక వ్రాసినప్పుడు, "గలతీయలోనున్న సంఘములకు" అని సంభోదించాడు (గలతీ. 1:2). యూరపులోని సంఘమునకు అన్నా లేక యూరపులోని సంఘములకు అన్నా "సంఘము" అనే పదం లేఖనానుసారంగా ఉపయోగింపబడినదయ్యే ఉంటుంది.

మూడవది, సంఘము దేనితో నిర్మాణమైయుందో చూపడానికి, క్రొత్త నిబంధన లేఖకులు "సంఘము" అనే పదాన్ని ఉపయోగించారు. ఏ విధమైన జనులు సంఘాల్లో ఉన్నారో వారిని గూర్చి ఈ పదం ఉపయోగింపబడింది. రోమా 16లోని వందన సమర్పణలో, "అన్యజనులలోని సంఘములవారు" అని పౌలు సూచించాడు: "క్రీస్తు యేసునందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును, అకులకును నా వందనములు చెప్పుడి. వారు నా ప్రాణముకొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి. మరియు, వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి; నేను మాత్రము

కాదు అన్యజనులలోని సంఘములవారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు ...” (రోమా 16:3-5).

నాల్గవది, ఆరాధనకు కూడిన స్థానిక సమాజాన్ని సూచించడానికి గాను దైవ ప్రేరేపితులైన లేఖకులు “సంఘము” అనే పదాన్ని వినియోగించారు. ఆరాధనకు కూడుకొనిన సమయంలో కూడ సంఘం ఉనికిలో ఉంది, కాని “సంఘము” అనే పదం యివ్వబడిన ఒక స్థలములో ఆరాధనకు కూడివచ్చిన సమాజాన్ని ప్రత్యేకమైన విధంగా సంఘమని సూచించారు. వారు కూడివచ్చిన రూపంలో పౌలు కొరింథీయులను “సంఘము” అని సూచించాడు (1 కొరింథీ. 11:18). స్త్రీలు సంఘములో మౌనంగా ఉండాలని తెలిపాడు: “స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను; వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది” (1 కొరింథీ. 14:34). ఈ లేఖన భాగంలో, ఆరాధనకై సమాజముగా సంఘము కూడిన దానిని వాస్తవంగా అతడు సూచిస్తున్నాడు.

సంఘాన్ని ఒకడు ఏ విధంగా సూచించినా, క్రీస్తుయొక్క సువార్తకు విధేయులగుట వలన క్రీస్తు శరీరములోనికి చేర్చబడిన వారిని గూర్చి అతడు మాట్లాడుతున్నాడు. లోకములోనుండియు చీకటిలోనుండియు బయటికి పిలువబడినవాడై, దేవుని కృపవలన, క్రీస్తును, క్రొత్త నిబంధన లేఖకులును “సంఘము” అని పిలిచిన క్రీస్తు శరీరములో క్రైస్తవుడు ఉంచబడ్డాడు.

## ముగింపు

తన ప్రజలను సూచించడానికి దేవుడు ఏర్పరచుకున్న మాటల క్లుప్త పఠనము ఆయన రాజ్యము, ఆయన సంఘములో ప్రవేశించేలా మనలను సవాలు చేస్తుంది. దినచర్యలోని పదాలను దేవుడు తీసికొని, వాటికి అధికమైన భావాన్ని ప్రసాదించి, తన కృపా సువార్తవలన రక్షణలోనికి పిలువబడినవారికి వర్తింపజేశాడు. ఆలాగున, దేవుని ఏలుబడికి తమ్మును తాము లోబరచుకొని, క్రీస్తు రక్తముచేత విమోచింపబడిన వారిని ఈ పదాలు సూచిస్తాయి. పితరుల యుగము, మోషే యుగము యొక్క దీర్ఘ సంవత్సరాలగుండ, దేవుడు తన ప్రత్యేకమైన ప్రజలకొరకు ఏర్పాట్లు చేసికొన్నాడు. తన వర్తమానికులు దైవ ప్రేరేపితులై ముందుగా చెప్పిన దానినంతటిని ఆయన నెరవేర్చాడు. ఆయన రాజ్యములోనికి ప్రవేశించి ఆయన సంఘానికి చేర్చబడడం యిప్పుడు నీ యిష్టం.

## పరిశీలనకైన ప్రశ్నలు

(*జవాబులు – 255వ పేజీలో*)

1. రాజు, రాజ్యము అనే పదాలలో దేవునికి ఇశ్రాయేలుకు ఉన్న బాంధవ్యాన్ని చర్చించు.
2. దేవుని రాజ్యమైన ఇశ్రాయేలుపై, ఇశ్రాయేలు తొలి రాజైన సౌలుకు ఏ బాధ్యతలుండేవి?
3. రానైయున్న రాజ్యాన్ని గూర్చి దానియేలు ప్రవచనంలో ఏ పాఠాలను మనం నేర్చుకోగలం? (దానియేలు 2:44 చూడు).
4. క్రొత్త నిబంధనలో "రాజ్యము" అనే పద ప్రయోగము తగ్గిపోతున్నట్టు గుర్తించు. దానికి అర్థమేమి?
5. నేడు ఒకడు దేవుని రాజ్యములో ఉండియు, నిత్యరాజ్యము కొరకు ఎలా చూస్తూ లేక కనిపెడుతూ ఉంటాడో వివరించు (2 తిమోతి 4:18ను చూడు).
6. "సంఘము" అనే పదం క్రొత్త నిబంధనలో ఎంత తరచుగా వాడబడింది. ఆ పదాన్ని గూర్చి ఏ ప్రాముఖ్యతను అది సూచిస్తుంది?
7. క్రొత్త నిబంధన ప్రతిబింబింపజేసినట్లు "సంఘము" అనే పదానికి సాధారణమైన మత సంబంధం కాని ప్రయోగాన్ని ఇమ్ము. అది ఎక్కడ ఉపయోగింపబడిందో ఒక లేఖనాన్ని తెలుపుము.
8. మత సంబంధం కాని భావంలో ఉపయోగింపబడిన "సంఘము" అనే పదం, మత సంబంధమైన సమాజాన్ని ఎల్లవేళలా సూచిస్తుందా? ప్రత్యేకమైన ఉద్దేశంకొరకు పిలువబడిన, లేక బయటకు పిలువబడిన సమాజాన్ని అది ఎల్లవేళలా సూచిస్తుందా?

## పద సహాయకారి

**క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె –** సంఘం. క్రీస్తుతో సంఘానికి ఉన్న సంబంధం భార్యతో భర్తకున్న సంబంధంతో పోల్చబడింది (ఎఫెసీ. 5:22–29).

**ఉపమానములు –** ఆత్మసంబంధమైన సత్యాలను ఉదహరించడానికి ప్రభువైన యేసు దైనిక జీవితములోని కథలను తరచుగా ఉపయోగించారు (మత్తయి 13:34).

**పితరుల యుగము –** బైబిలు చరిత్రలో గల మూడు ప్రత్యేకమైన కాలములలో

ఒకటి. మొదటిది పితరుల యుగం, కుటుంబముల యజమానులతో దేవుడు నేరుగా మాట్లాడిన కాలమది. తరువాతది మోషే యుగం. ఇశ్రాయేలీయులు మోషే ధర్మశాస్త్రమును (పది ఆజ్ఞలతో పాటు) వెంటాడిన కాలమది. క్రీస్తు సిలువపై బలియైనంతవరకు అది కొనసాగింది. చివరి యుగము క్రైస్తవ యుగం. ఈ యుగమందు, రక్షింపబడినవారందరు సంఘంతో చేర్చబడ్డారు. బోధకును, ఆరాధనకును క్రొత్త నిబంధన మాత్రమే ప్రమాణం. ప్రభువు రెండవ రాకడలో ప్రత్యేక్షమయ్యేవరకు ఈ యుగం కొనసాగుతుంది.

**ప్రవచనము –** ప్రవక్తయొక్క దైవప్రేరేపితమైన మాటలు, బయలుపరచబడిన దేవుని చిత్తముగా దృష్టి ఉంచబడుతుంది; కొన్నిసార్లు రాబోవు సంగతి దైవప్రేరేపణ వలన ముందుగా చెప్పబడేది.

**సమూయేలు –** పాత నిబంధనకు చెందిన గొప్ప ప్రవక్త, యాజకుడు, మరియు న్యాయాధిపతి.

**సర్వాధిపతి –** రాజు లేక యితర ఏలిక, అత్యున్నతమైన అధికారం కలిగినవాడు. 1 తిమోతి 6:14, 15, “ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు.”

# క్రొత్త నిబంధన సంఘము

| **స్థాపకుడు: క్రీస్తు**<br>మత్తయి 16:18 | **ఎక్కడ: యెరూషలేము**<br>యెషయా 2:3; అపొ. 2:5, 47 | **ఎప్పుడు: క్రీ.శ. 33**<br>అపొ. 2 | **శిరస్సు: క్రీస్తు**<br>ఎఫెసీ. 1:22 |
|---|---|---|---|

| | |
|---|---|
| **ఆర్గనైజేషన్**<br>ఫిలిప్పీ. 1:1 | **పెద్దలు:** తీతు 1:5; 1 పేతురు 5:1-3; అపొ. 20:28; 1 తిమోతి 3:1-7; **పరిచారకులు:** అపొ. 6:1-6; 1 తిమోతి 3:8-13; **సభ్యులు:** అపొ. 2:41-47; కొలస్సీ. 1:13; 1 కొరింథీ. 1:2, 3 |
| **సంఘము కొరకైన పేర్లు**<br>ఎఫెసీ. 3:15 | **సంఘము:** కొలస్సీ. 1:18, 24; **క్రీస్తు శరీరము:** ఎఫెసీ. 1:22, 23; **రాజ్యము:** అపొ. 8:12; **క్రీస్తు సంఘములు:** రోమా 16:16; **దేవుని సంఘము:** 1 కొరింథీ. 1:2; అపొ. 20:28; **దేవుని కుటుంబము:** ఎఫెసీ. 2:19; 1 తిమోతి 3:15; **ప్రభువు యొక్క శిష్యులు:** అపొ. 9:1; **దేవుని ఆలయం:** 1 కొరింథీ. 3:16; **జ్యేష్ఠుల సంఘము:** హెబ్రీ. 12:23 |
| **క్రైస్తవుల కొరకైన పేర్లు**<br>ఎఫెసీ. 3:15 | **శిష్యులు:** అపొ. 11:26; **పరిశుద్ధులు:** 1 కొరింథీ. 1:2; ఫిలిప్పీ. 1:1; **దేవుని పిల్లలు:** గలతీ. 3:26; 1 యోహాను 2:1; **సహోదరులు:** లూకా 8:21; గలతీ. 6:1; **క్రైస్తవులు:** అపొ. 11:26; 26:28; 1 పేతురు 4:16 |
| **మత విశ్వాసము** | **యేసు క్రీస్తు:** మత్తయి 16:16-18; అపొ. 8:37 |
| **విశ్వాసమునకును ఆచరణకును కొలబద్ద: దేవుని వాక్యము** | **సర్వాధికారము:** మత్తయి 28:18-20; రోమా 1:16; హెబ్రీ. 4:12; **సంఘ ప్రభుత్వము:** 2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:3; **రాజ్యముయొక్క విత్తనము:** మత్తయి 13:3; లూకా 8:11; **ఆత్మ ఖడ్గము:** ఎఫెసీ. 6:17 |
| **ఆరాధన** | **పాడుట:** కొలస్సీ. 3:16; ప్రార్థన: 1 థెస్స. 5:17; **ఉపదేశము:** అపొ. 20:7; **ప్రభురాత్రి భోజనము:** అపొ. 20:7; 1 కొరింథీ. 11:23; **కానుకల సమర్పణ:** 1 కొరింథీ. 16:1, 2 |
| **పని** (Mission) | **ఆత్మలను రక్షించుట:** మత్తయి 28:18-20; యోహాను 6:45; ఎఫెసీ. 3:10; 1 తిమోతి 4:16 |
| **హెచ్చరిక** | **సత్యమందు నిలిచియుండుము:** గలతీ. 1:6-8; మత్తయి 15:9, 13; 2 కొరింథీ. 11:3; ప్రకటన 22:18, 19; 2 యోహాను 9 |